

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 16 నవంబర్ 2025




# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి





## కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

## ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్

## సైకిల్‌పై నిధులకు హాజరైన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తమ పరిసరాలను శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపుని చ్చారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంచుకున్న పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ క్రమంలో ఆయన జిల్లా ఖజానాధికారి కార్యాలయ భవనాల స్థితిగతులు పరిశీలించారు. పనికిరాని పాత కంప్యూటర్లు, పేపర్లు, ఇతర అనవసర వస్తువులను తొలగించి కార్యాలయాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. మిగతా 2లో...



## ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి**

**18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు**

**ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**

జి.కొండూరు మేజర్ న్యూస్ : ఏపీకి పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి విశేష కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.మైలవరం పట్టణంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మిగతా 2లో



పరిశుభ్రత.. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి

# అత్యంత కీలకం

- **వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత చాలా ముఖ్యం**
- **ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ**

**విజయవాడ రూరల్, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై దృష్టిసారించాలని.. సమష్టి భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ శనివారం విజయవాడ రూరల్ గూడవల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. 2లో...





కీ॥శే॥ మండవ జానకిరామయ్య గారు

కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్

ఆంధ్రా కురియన్

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

నిస్వార్థమైన ప్రజాసేవ, అజరామరమైన కీర్తి, అపారమైన ప్రేమ, అంతులేని ఆప్యాయత, అందరి యెడల ఆదరణ.. అన్ని కలగలిపిన అరుదైన వ్యక్తిత్వం వారిది.. మొవ్వ గ్రామాభివృద్ధికి వారు చేసిన సేవ ఎప్పటికీ మరువలేము.. అందరి మంచికోరే వ్యక్తి, విద్యాప్రదాత, ఆంధ్రా కురియన్ అవార్డు గ్రహీత, కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ ఛైర్మన్ శ్రీ మండవ జానకిరామయ్య గారి మరణం మాకు, గ్రామమునకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు సద్గతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...

మండవ గోపి చంద్రశేఖరరావు, అధ్యక్షులు & పాలకవర్గ సభ్యులు

మండవ జానకిరామయ్య - సులోచన గార్ల క్షేత్రయ్య కళ్యాణ మండపం - మొవ్వ

మరియు మొవ్వ గ్రామస్తులు

(మొదటిపేజీ తరువాయి)



## ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి సి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించారు. విద్యాదాత, డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులను పెట్టి పరిశ్రమలను నెలకొల్పడంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆయా సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. మరో వైపున సంక్షోభం నుంచి ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూడా కృషి జరుగుతుందన్నారు. తాజాగా విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండు రోజుల్లో రూ. 11.92 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 400 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు. వీటి ద్వారా మొత్తం 13.32 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని, వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడి చదువుకోవాలని సూచించారు. డాక్టర్ హనిమిరెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ అమెరికా వెళ్లి, పేరు ప్రఖ్యాతులు పొంది మాతృభూమిపై మమకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఆర్థికంగా చేయూత నిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత.. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి అత్యంత కీలకం



ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే సమాజం అంతా పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. మనతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్య మహాభాగ్యాన్ని పొందవచ్చు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటినుంచి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా తడి చెత్త –పొడి చెత్తను వేరుచేసి సామాజిక బాధ్యతగా ముందడుగు వేస్తున్న మహిళలకు జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. అంగన్వాడి, వైద్య ఆరోగ్యం, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో పి. లావణ్య కుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం. సుహాసిని, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



(మొదటిపేజీ తరువాయి)

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత (పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజీన్) అనే ఇతివృత్తంతో ఈ నెలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేసే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా క్రితం సారి పశుసంవర్ధక శాఖ కార్యాలయం, ప్రస్తుతం కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు శుభ్రం చేసుకుంటూ లక్ష్యం చేరుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి శనివారం నాడు నడక లేదా సైకిల్పై రావాలని ఉద్యోగులకు సూచించడం జరిగిందని, దీనివల్ల వ్యక్తిగత ఆరోగ్య ప్రయోజనం చేకూరడంతో పాటు వాయు శబ్ద కాలుష్య నివారణతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారవుతారని, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణకు తమ వంతు కృషి చేయాలని, ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా డిమాండ్ ను తగ్గుతుందని తద్వారా ఉత్పత్తి ఆగిపోయి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి రావడం మినహాయించి ఆంధ్ర రాష్ట్రంలో ప్లాస్టిక్ బ్యాగుల ఉత్పత్తి నిలిచిపోయిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో మూడవ శనివారంలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసే ప్రక్రియ ఒక వినూత్నమైన కార్యక్రమంగా పేర్కొన్నారు. దీన్ని రూపకల్పన చేసిన జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయమన్నారు. ప్రకృతిని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

**కార్యాలయ విధులకు సైకిల్ పై హాజరైన జిల్లా కలెక్టర్..**

శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ యధావిధిగా సైకిల్పై కార్యాలయ విధులకు హాజరై ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు షేక్ షాహిద్ బాబు, ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజే రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పుస్తక పఠనంతో మనిషి పరి పక్వత

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంట సాల శాఖ గ్రంథాలయంలో 48 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా లను సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ జాతీయ జెండాను ఎగురవేసి వారోత్సవములను ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటంకు పూల మాల వేసారు. సర్పంచ్ మా ట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనంతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా రుగ్మతలు రూపుమాపుతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ గ్రంథాల వారోత్సవాల్లో తమ తమ నైపుణ్యాన్ని పరీక్షించుకోవాలన్నారు. జె శ్రీనివాసరావు హెచ్ఎం ఎంపీపీ స్కూల్ ఘంటసాల సునీత గ్రామస్తులు పాల్గొనగా, గ్రంథాలయాధికారి యం శరత్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## పి. వి. ఫణి కుమార్‌ను అభినందించిన మండలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా పి. వి. ఫణి కుమార్ ను జిల్లా గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాల పురస్కారాల ప్రధానోత్సవ సభ నందు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి వెంకట బుద్ధ ప్రసాద్ పి. వి. ఫణి కుమారును అభినందించినారు. రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేద బ్రాహ్మణులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని, అటువంటివారిని ఆదుకోవాలని ఫణి కుమార్‌కు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని, తమ సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని సభా ముఖంగా ఫణి కుమార్ కు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు.

# ధాన్యం లోడును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ





**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామంలోని పునాదిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ (పిఎసిఎస్) ద్వారా ధాన్యం సేకరణ చేపట్టి మిల్లుకు తరలిస్తున్న ధాన్యం లోడు వాహనానికి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని యార్లగడ్డ వెంకట సుబ్రహ్మణ్యం అనే రైతుకు చెందిన ఎంటియు 1318 రకం వరి ధాన్యాన్ని 462 సంచులకు నింపి లోడు చేయగా, ఆ ధాన్యాన్ని మిల్లుకు తరలించేందుకు లారీకు లోడు చేసిన అనంతరం కలెక్టర్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన అదే మండలంలో కోలవెన్ను గ్రామంలోని పిఎసిఎస్ ను సందర్శించి గోనె సంచుల నాణ్యత పరిశీలించారు. ప్రస్తుతం ఎన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, మిల్లుల అనుసంధానం, ఎంత ధాన్యం రావచ్చు తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 12,750 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని, గ్రామంలో 2,400 ఎకరాలలో పంట సాగు అయిందని, రానున్న రెండు మూడు రోజుల్లో ధాన్యం సేకరణ ప్రక్రియ మొదలవుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. రానున్న ధాన్యం పరిమాణం ఆధారంగా అవసరమైన సంచులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా ధాన్యం సేకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ ఉప్పులూరు గ్రామం ప్రధాన రహదారి పక్కన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా సంచులకు ధాన్యం ఎత్తుతున్న రైతులను చూసి వాహనము నుండి దిగి వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను కౌలుకు 7 ఎకరాలలో ఎం టి యు 1318 రకం ధాన్యం సాగు చేశానని, ప్రస్తుతం పచ్చి ధాన్యం మిల్లుకు తోలుతున్నామని, తుపాను దెబ్బకు పంట దిగుబడి తగ్గినట్లు గ్రామానికి చెందిన సాంబ శివరావు అనే రైతు కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంట ఆర్ డి ఓ, హేల షారోనా మండల తహసిల్దారు భవన్నారాయణ, మండల వ్యవసాయ అధికారి ఉషారాణి, ధాన్యం సేకరణ సాంకేతిక సిబ్బంది, పలువురు రైతులు ఉన్నారు.

# ఎలమంచిలి ప్రవీణ్‌కి సకలకళా వల్లభ అవార్డు-2025



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు విజయవాడ నగరం లోని గాంధీనగర్‌లో గల శ్రీ వెలిదండ్ల హనుమంతురాయ గ్రంథాలయంలో అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 25వ వార్షికోత్సవ మహోత్సవం ( సిల్వర్ జూబ్లీ) సందర్భంగా ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహింపబడుచు న్నది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలోని తిరుపతి నగర వాస్తవ్యులు ఎలమంచిలి ప్రవీణ్ బాల్యంలోనే తల్లిని పోగొట్టుకున్నా, 17 సంవత్సరాలకే తండ్రిని కోల్పోయినా సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా కెరియర్ ప్రారంభించినా, అంచెలంచెలుగా ఎదుగుతూ తనకు వచ్చే ఆదాయంలోనే కొంత భాగం సేవా కార్యక్రమాలకి వెచ్చిస్తూ, ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ఎవరన్నా ఒక రంగంలో నిష్ణాతులై వారి ముద్రని వేసుకుంటారు కానీ ఎలమంచిలి ప్రవీణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రతి రంగంలోనూ తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. పట్టుదలతో, ఆకంటిత దీక్షతో గత 30 సంవత్సరాలుగా వివిధ రంగాలలో దాదాపు 1000 సామాజిక కార్యక్రమాలు నిర్వహించటమే కాకుండా దాదాపు 500 కార్యక్రమాలకు పైగా అతిథులుగా విచ్చేసి ఎన్నో, మరెన్నో అవార్డులు ప్రభుత్వ పురస్కారాలతో పాటు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ దాదాపు 50 (అర్థ సెంచరీ)పురస్కారాలను అందుకొని 1) విద్య రంగం 2)క్రీడారంగం 3)సినిమా రంగం 4) కళా రంగం 5)సాంస్కృతిక రంగం 6)సాంఘిక రంగం 7) సేవా రంగం. 8) వైద్య రంగం 9)వ్యవసాయ రంగం 10)ఆధ్యాత్మిక రంగం 11)వ్యాపార రంగం వంటి తదితర రంగాలలో వారు అందించిన విశిష్ట సేవలను పురస్కరించుకొని సకల కళా వల్లభ అవార్డును అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వారు బహూకరించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయమూర్తి దేవ. నరసింహారావు చేతులు మీదుగా ఈ పురస్కారాన్ని ఎలమంచిలి ప్రవీణ్ అందుకోనున్నారు.

## ఆఫ్రికన్ నత్తలు వస్తున్నాయి జాగ్రత్త రైతులు





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గడ్డమణుగు గ్రామంలో రైతులకు దడ పుట్టిస్తున్న ఆఫ్రికన్ జెయింట్ స్నేల్ ఆఫ్రికన్ నత్తల వందల ఎకరాల పంట పొలాలను నాశనం చేస్తున్న ఆఫ్రికన్ నత్తలు వీటి ధాటికి బలౌతున్న ఉద్యానవన పంటలు ఇవి రాత్రిపూట బయటకు వచ్చి పంటలను తినేసి పొద్దున్నే చెట్టు మొదట్లోకి వెళ్లి పండుకోవటం వీటి ప్రధాన లక్షణం అని రైతులు వాపోతున్నారు ఆఫ్రికన్ నత్తలను ఏ విధంగా నాశనం చేయాలో అర్థం కాక రైతులు అధికారులు సతమతమవుతున్నారు ఉద్యాన వన అధికారులు కూడా వీటిని నివారణకు ఏం చేయాలో అర్థం కాక సతమతం అవుతున్నారు వందల ఎకరాల్లో నత్తల తాకిడికి పంట నష్టపోతున్న వంగ, టమాటా, మిర్చి, బొప్పాయి రైతులు వీటి దాటికి తీవ్ర నష్టం వాటిల్లిందని దీనికి ముందు వరదలతో పూర్తిగా నష్టపోయిన రైతులను ఈ ఆఫ్రికన్ నత్తల రాకతో రైతు పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని దీనిపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే నివారించవచ్చంటున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ కుమార్ వర్షాలకు గుడ్లు కొట్టుకొచ్చి ఆ గుడ్లు ఇక్కడ నత్తల సంతతి పెరగడానికి కారణంగా గుర్తించిన అధికారులు బెంబేలెత్తుతున్న కూరగాయలు, బొప్పాయి రైతులు ఇప్పటికే వరదల కారణంగా ఈ ప్రాంత రైతులు నష్టపోయి ఉంటే ఈ ఆఫ్రికన్ నత్తల వల్ల ఇంకా ఎక్కువగా ఈ ప్రాంత రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం గుర్తించి వీటి నివారణకు చర్యలు తీసుకొని ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని ఈ ప్రాంత రైతులు సూది రెడ్డి సురేష్ నూతక్కి రాజా తదితర రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## తంగిరాల సౌమ్యని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎస్ ఐ డి సి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో శనివారం మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలానికి చెందిన అంకెం ఇందిరా ప్రియదర్శిని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆమె ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి తంగిరాల సౌమ్య ఇందిరా ప్రియదర్శిని ని శాలువాతో సత్కరించి, ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె కొత్త బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజలకు మరింత ఉపయోగకరంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు డైరెక్టర్ ఇందిరా ప్రియదర్శిని ఆమె భర్త శాలువాతో సత్కరించారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామంలో కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రంలో శనివారం నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ శివలింగ ప్రతిష్ట, నాగప్రతిష్ట, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి కల్యాణం, శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు. తెలుగుదేశం నాయకులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, వాసు సోదరులను పలుకరించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై చల్లపల్లి నుంచి కలెక్టరేట్కు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టర్ డికె. బాలాజీ ఆదేశానుసారం స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్త, డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు సైకిల్పై చల్లపల్లి నుంచీ మచిలీపట్నం కలెక్టరేట్కు వెళ్లి విధులకు హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా పొల్యూషన్ను తగ్గించేందుకు ప్రతి శనివారం వాహనాలు వినియోగించకుండా కలెక్టరేట్ ఉద్యోగులు సైకిల్పై విధులకు రావాలని పిలుపునిచ్చిన కలెక్టర్ స్వయంగా సైకిల్పై వస్తున్న సంగతి తెలిసిందే. కలెక్టర్ పిలుపుతో స్పందించి డీఆర్వో సీసీ చల్లపల్లి నుంచీ సైకిల్పై కలెక్టరేట్కు వెళ్లి అభినందనలు అందుకున్నారు. హెల్మెట్ వినియోగంలోనూ సీసీ వెంకటేశ్వరరావు గతంలో కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.

## ఆలయాల అభివృద్ధి శుభపరిణామం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఆలయాల అభివృద్ధి శుభపరిణామం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి ప్రధాన సెంటరులో శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం ఉదయం ప్రత్యేక పూజలుచేసి శంఖుస్థాపన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేమూరి శ్రీనివాసరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయకమిటీ గౌరవ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, కమిటీపెద్దలు ఎమ్మెల్యేను సత్కరించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీటీసీలు మేకా బంగారుబాబు, మాలెం పాటి శ్రీనివాసరావు, సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, ప్రముకులు నాదెళ్ల వెంకట నరసయ్య, మోర్ల శివ, వేముల హరికృష్ణ, అంబటి భువనేశ్వరరావు, తాతా ప్రదీప్, తుటారం ప్రసాద్, ఈవో పివి.మాధవేం ద్రరావు, కమిటీపెద్దలు ఆత్మకూరి వెంకటేశ్వరరావు, నర్రా సురేంద్ర, ట్యాక్సీ ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## లేళ్ల గరువు సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెడన/ గూడూరు, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను మరింత వేగంగా పారదర్శకంగా అందించేందుకు సచివాలయాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కష్టప్రసాద్ అన్నారు. ఈ మేరకు లేళ్ళ గరువు గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెడన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భీముని అనంత లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ సేవలకు సచివాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవ బలోపేతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కృషి ఎనలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు. మండలంలోని చంద్రగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, విక్రయించిన ధాన్యాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికి లభిస్తున్న ధరల గురించి తెలుసుకున్నారు. తమకు గిట్టబాటు ధర లభిస్తుందని రైతులు హ ర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం "ఎ" గ్రేడ్ రకం ఒక్కో క్వింటాకు రూ.2389లు, ధాన్యం సాధరణ రకం రూ.2369లు రైతులకు ప్రభుత్వం మద్దతు ధరలుగా నిర్ణయించి చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ 58 వవారోత్సవాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 58వ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు ఎంఈఓ ఎల్ బాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పుస్తక పఠనం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులను సూచించారు. పుస్తక పటన మేధాశక్తి పనులు పెంచుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరికి పుస్తకం హస్తభూషణం కావాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంఈఓ, విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశేష పూజలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక పడ మరవీధిలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో శనివారం విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ధ్వజ స్తంభం మేకలాలు జీర్ణోద్ధరణకు చేరటంతో నూతన మేకలాల ధారణచేసి ధ్వజస్తంభానికి కొత్త ఇత్తడి తొడుగును అమర్చారు. ధ్వజస్తం భానికి పనులు చేస్తుండటంతో శాస్త్రప్రకారం పుణ్యాహవచనం, అధివాస పూజలు, హోమం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమాంబల శాంతి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లంక బాలగంగాధరరావు(కొండలు)- వసుంధరాదేవి దంపతులు పూజా కార్యక్రమాలు చేయగా, పురోహితులు కొండిపర్తి లీలాజయకృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో పూజలు చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, అవనిగడ్డ ఎల్ఐసి బీఎం ఆకుల హరిప్రసాద్, ప్రముకులు, కూటమినేతలు ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. పెద్దలు ఆకుల స్వభూప్రసాద్, అడపా రాజారావు, రావి రాజేశ్వరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి రావెళ్ల ట్రస్ట్ రూ.15వేల విరాళం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రధాన సెంటరులో శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరస్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తున్న నేపథ్యంలో రావెళ్ల కృష్ణసేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ రూ.15వేల విరాళం అందచేశారు. శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా ట్రస్ట్ అధ్యక్షుడు నిడమానూరి దిలీప్ కుమార్ ద్వారా కమిటీ పెద్దలకు నగదు అందించారు.




## వ్యవసాయ మార్కెట్ యార్డ్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

**పెడన, మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ నిర్వహణ రైతులకు సేవలు అందించడంలో సిబ్బంది పోషిస్తున్న బాధ్యతలు ఎంతో కీలకమని వారి శ్రేయస్సు కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానని చెబుతూ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ప్రతి ఉద్యోగికి దుస్తులు పంపిణీ చేశామని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ భీముని అనంతలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె తమ సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని తమ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాట పడే ఉద్యోగుల సంక్షేమం గురించి కూడా తాము ఆలోచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాల వెంకటాచల స్వామి దేవస్థానం పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం



**పెడన,/ గూడూరు మేజర్ న్యూస్ :** కంకటావ గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర వేణుగోపాల వెంకటాచల స్వామి వారి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం, గుడి ద్వజస్తంభ భూమిపూజా కార్యక్రమం నిర్వహించామని స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పెడన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భీముని అనంతలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేణుగోపాల వెంకటాచల స్వామి దేవస్థానం కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గుడి అజస్తంభ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం నుండి కావాల్సిన సహాయాన్ని అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ భీముని అనంత లక్ష్మీ, దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ప్రజల ఆధ్యాత్మిక శ్రేయస్సుకు దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

## యాజమాన్య పద్ధతులపై శిక్షణ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం స్థానిక మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామం పంచాయతీ ఆఫీసు ప్రాంగణంలో మినుము పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. మినుము పంటలో విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, వైరస్ తెగుళ్ల సమగ్ర యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం మొదలగు అంశాల పైన రైతులకు శిక్షణ లో భాగంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త డా. రేవతి, గ్రామ సర్పంచ్ యేసుబాబు, సహకార సంఘం చైర్మన్ శరత్ చంద్ర, బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర కరపత్రిక ఆవిష్కరణ

**పెడన, మేజర్ న్యూస్:** ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర ( ఎం ఎస్ పి) కరపత్రికను మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భీముని అనంత లక్ష్మీ మార్కెట్ యార్డులో కరపత్రికను విడుదల చేశారు. ఈ మేరకు ఈ కరపత్రికలో రైతులకు లభించే మద్దతు ధరలు, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు పొందుపరిచారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనంత లక్ష్మీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఎం ఎస్ పి పథకాలను సద్వినియోగం చేసుకుని లాభాలు పొందాలని సూచించారు. రైతులకు సహాయకరంగా, పారదర్శకంగా వ్యవసాయ కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అధికారులతో పాటు మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా జోడుగుడుల దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం శ్రీ విశ్వేశ్వర, వెంకటాచల స్వామి వార్ల జోడు గుడుల దేవస్థాన నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల మేరకు ఆలయ కార్య నిర్వహణ కార్యదర్శి తిక్కిశెట్టి మోహనరావు సభ్యులచే ప్రమాణం చేయించి సభ్యుల ప్రతిపాదన మేరకు దేవస్థానం చైర్మన్ గా దేవనూరి వీరబాబును సభ్యులుగా తోటపవన్ నాగవెంకట దుర్గాప్రసాద్, అద్దేపల్లి విశ్వేశ్వర శాస్త్రి, చింత శ్రీనివాస్, సురగాని నాగమణి జన్ను వెంకటేశ్వరరావు దింటకుర్తి వర ప్రసాద్, కొండపర్తి రామాచార్యులును ప్రకటించారు. సభాధ్యక్షులుగా బండి రామకృష్ణ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ నాయకులు కొన్నకళ్ళ జగన్నాథరావు బుల్లయ్య విశిష్ట అతిథులుగా మోటమర్రి బాబాప్రసాద్ లంకిశెట్టి బాలాజీ, గొర్రెపాటి గోపీచంద్ పాలక మండలి సభ్యులతోపాటు హాజరయ్యారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ శ్రీ విశ్వేశ్వర వెంకటాచ లపతి దేవాలయం జోడుగుడుల దేవస్థానంగా గత 250 సంవత్సరాల నుంచి భక్తుల పాలిట కల్పవృక్షంగా వర్ధిల్లుతుందని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెంపొందించి భక్తజన కోటికి సనాతన ధర్మం విశిష్టత కలిగేలా అభివృద్ధి కమిటీ కృషి చేయాలని తెలుపుతూ నూతనంగా ఏర్పాటైన పాలక మండలికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు షాహిన,ఆళ్ళ మాధవ, పల్లపాటిసుబ్రహ్మణ్యం వడ్డీచిరంజీవి, మహమ్మద్ సమీర్,గళ్ళాతిమోతి,పినిశెట్టి వేణు,పిచ్చేశ్వరరావు,కొక్కు లక్ష్మణ,దింటకుర్తి సుధాకర్,అన్నంఆనంద్, బత్తిన దాసు, కొండ మేస్త్రి,బుజ్జి,కందులఫణి, ఉచ చంటి,జన్నునాగరాజు, వన్నెం రెడ్డి శ్రీనివాస్,వడ్డీసాయి, తిరుమలశెట్టిరాజు, గుణ్ణం వాసు, గంపల కృష్ణ, బీరం సుదర్శన్,రామ్ జ్యోతి,కొల పల్లిగణేష్, మంత్రిపృధ్వి, ఈవ న, మణిబాబు, శాయనశివయ్య కూనపురెడ్డిప్రసాద్,ఏరువ శ్రీనివాస్,గడ్డంరాజు పుర ప్రముఖులు వివిధ సంఘాల నాయకులు ఆలయ సేవకులు భక్తులు పాల్గొన్నారు. జోడిగుడ్ల దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని దేవస్థానం చైర్మన్ దేవనూరి వీరబాబు పేరుపేరునా పలకరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాజుల అలంకరణలో బాలా త్రిపుర సుందరి అమ్మవారు



**మొవ్వ మేజర్ న్యూస్:** కార్తీకమాసం సందర్భంగా బహుళ దశమి, ఏకాదశి తిథులలో కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులు సహకారంతో రామలింగేశ్వరునికి అన్నా భిషేకం నిర్వహించగా, గాజుల అలంకా రంలో శ్రీబాలా త్రిపుర సుందరి అమ్మవారు శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. దేవా లయ అర్చకులు పెనుమూడి పూర్ణచం ద్రశేఖర శర్మ, పెరుమూడి సతీష్ కుమార్ శర్మల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాలను తొలగించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నరుకుళ్లపాడు మరియు అన్నేరావుపేట గ్రామములలో ధాన్యం కొనుగోలు కేంద్రములను తాహసిల్దార్ జె. సుశీలదేవి పరిశీలించారు. తాహసిల్దార్ రైతులతో మాట్లాడుతూ, 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతులకు డబ్బు జమా అవుతుంది అని తెలిపారు, రైతులు అందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించ వలసినదిగా రైతులకు అవగాహన కలిగించారు, రైతులు తమ ట్రాక్టర్లు కు జి.పి.ఎస్ అమర్చుకొని వడ్లు సకాలంలో మిల్లులు తరలించుటకు రెడీగా ఉంచుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల నాయకులు వేణుగోపాల రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, రామిరెడ్డి, నూనె అప్పిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, వవ్యవసాయ శాఖ, పిఏసీఎస్ సిబ్బంది, వి.అర్.ఓలు, వి.ఏ.ఏ.లు, రైతులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కుమార్ రాజా



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని వేరువేరు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిధిలోని అప్పికట్ల గ్రామానికి చెందిన శాయల ప్రమీల రాణి కి 30,028 రూపాయలు, జువ్వనపూడి గ్రామానికి చెందిన చిలక అంకమ్మ కు 28,800 రూపాయల వంతున మంజూరైన చెక్కులను కుమార్ రాజా శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విష్ణాలయం వద్ద అత్యంత ఘనంగా అన్న సమారాధన

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ విష్ణాలయం వద్ద అత్యంత ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ముందుగా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం కోలాట ప్రదర్శనలు తిలకించి తమ సమాధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈళకార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, లతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుమార్ రాజా కూడా భక్తులతో కలసి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం అన్న సమారాధనలో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను సత్కరించారు.

## గ్రంధాలయ వారోత్సవాలలో కార్యక్రమాల నిర్వహణ



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రులోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అయిన శనివారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. హితం స్కూల్ ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ముందుగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీవిద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథ పాలకురాలు ఎం.ఝాన్సీరాణి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడులు

**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలో దీక్ష పూర్తి చేసిన అయ్యప్పలు శబరిమల యాత్రకు బయలుదేరేందుకు ఇరుముడి కట్టుకునే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్వాముల శబరిమల యాత్ర విజయవంతంగా ముగియాలని ఆకాంక్షించారు. అయ్యప్ప ఆశీస్సులతో వారి యాత్ర సుఖప్రదంగా సాగాలని కోరుకున్నట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐనపూరు హైస్కూల్‌కు ఆఫీసు ఫర్నిచర్ బహూకరణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 15 వేల రూపాయల విలువగల ఆఫీసు ఫర్నిచర్ ను దాతలు బహుకరించారు. కూడేరు గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ట్రస్ట్ పెద్దలు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పసుమర్తి ఆంజనేయశాస్త్రి, ఆయన కుమారులు సుబ్రహ్మణ్యశాస్త్రి, కుటుంబ సభ్యులు ఫర్నిచర్ ను పాఠశాలకు శనివారం అందజేశారు. రెండు పెద్ద రివాల్వింగ్ కుర్చీలు, 4 పెద్ద చేతి కుర్చీలు, రివాల్వింగ్ కుర్చీల పైన వేసుకునే 2 పెద్ద టర్కీ టవల్స్ ను అందించారు. పాఠశాల ఆఫీసుకు అవసరమైన మౌలిక వస్తువులు సమకూర్చాలనే ఆలోచనతో 15వేల రూపాయల విలువ కలిగిన ఫర్నిచర్ ను అందజేసినట్లు దాతలు పసుమర్తి ఆంజనేయశాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఫర్నిచర్‌ను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దూడల శివనాగభవాని, కూడేరు, ఐనపూరు గ్రామ సర్పంచ్ లు వీర్ల నాగరాజు, కొండా బసివిరెడ్డి, కూడేరు ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు, గ్రామ పెద్దల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు కు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దూడల శివనాగభవాని, కూడేరు, ఐనపూరు రెండు గ్రామాల సర్పంచ్ లు వీర్ల నాగరాజు, కొండా బసివిరెడ్డి, కూడేరు ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు లు మాట్లాడుతూ, దాతలు పసుమర్తి ఆంజనేయశాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి ల యొక్క దాతృత్వాన్ని కొనియాడారు. వారు పాఠశాల ఆఫీసుకు అవసరమైన ఈ మొత్తం ఫర్నిచర్ అంతా ఒక్క కుటుంబం లోని సభ్యులే బహుకరించటం గొప్ప విషయమని, అందరూ హర్షించదగ్గ విషయం అని, పాఠశాల యొక్క అభివృద్ధికి దాతల సహకారం వెలకట్టలేనిదని పేర్కొంటూ దాతలకు పాఠశాల విద్యా కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను విద్యా కుటుంబం తరపున ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో దాతలు పసుమర్తి ఆంజనేయ శాస్త్రి కుటుంబ సభ్యులు పసుమర్తి వెంకట సాయి శరత్, వజ్జల శాస్త్రి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పుస్తక ప్రదర్శన ప్రారంభించిన ఎంఈఓ శ్రీనివాస్



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో రెండవరోజు శనివారం "పుస్తక ప్రదర్శన"ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, ఉపాధ్యాయులు షేక్ హుస్సేన్, పాలడుగు గణేష్ బాబు, నాగరాజు లు అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బి.శ్రీనివాస్ సధస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి,"పుస్తక ప్రదర్శన" ను ప్రారంభించి పుస్తకపఠన ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వ్యక్తి, గ్రంథాలయ సందర్శనను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకుంటే, అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని, తద్వారా సమాజం మెచ్చుకునే పౌరులుగా తయారు కావచ్చునన్నారు. అలాగే ఆయన గ్రంథాలయం లో సభ్యత్వం తీసుకుని పుస్తకం తీసుకుని వెళుతూ విద్యార్థులందరూ కూడా గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఇతర అతిథులు మాట్లాడుతూ మనిషికి నిజమైన ఆనందం జానార్జనలోనే ఉంటుందని, అది గ్రంథాలయాలతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం విద్యార్థులతో విద్యా కార్యక్రమాలను చేయించారు. గ్రంథ పాలకురాలు ఎంవీఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గ్రామస్తులు, పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలో శనివారం జరిగిన జనసేన పార్టీ మైలవరం పట్టణ అధ్యక్షుడు గజరావు శ్రీనివాసరావు మనుమరాలు లువీక్ష మొదటి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. చిన్నారి లువీక్షను ఆశీర్వదించి, వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పాపారావు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో దేవరపల్లి పాపారావు మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే అదే గ్రామంలో తిరువీధి సంజీవరావు ఇటీవల మరణించగా వారి గృహమునకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కూడా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పార్టీ నాయకులు కొల్లిపర బాబి, చాట్ల రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మై కళ్యాణ్ జ్యూయలరీ సెలబ్రేషన్స్‌లో లంక లితీష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మై కళ్యాణ్ జ్యువెలరీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లంక లితీష్ (మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు), తెదేపా నాయకులు,పూజా కార్యక్రమం తర్వాత లంక లితీష్ మాట్లాడుతూ మై కళ్యాణ్ జ్యువెలరీ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దూర్ బాలకృష్ణ,హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, మమ్ము, బీసీ నాయకులు బుడిపూడి వెంకటరావు, పరికల సాంబయ్య, జ్యువెలరీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలు రైతు నేస్తాలుగా పని చేయాలి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** రైతు సేవా కేంద్రాలు రైతు నేస్తాలుగా పని చేయాలని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కపిలేశ్వరపురం, గురజాడ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. రైస్ మిల్లర్లు రైతుల మధ్య ధాన్యం తేమ శాతంలో తేడా వస్తే కస్టోడియన్ అధికారి బాధ్యతలు తీసుకొని రైతు సేవా కేంద్రంలో వచ్చిన తేమశాతాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకునేలా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలు విధానంలో దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఉండేలా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనె సంచుల కొరతలేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు గురజాడ పిఎసిఎస్ చైర్మన్ కొండేటి సత్యనారాయణ, పార్టీ నాయకులు ఘంటా సురేష్, జక్కా శ్రీనివాసరావు, కొల్లిపర బాబి, మైనేని వెంకట నరేంద్ర పాల్గొన్నారు.

## దేవాలయ సలహా మండలి చైర్మన్ హనుమంతరావు మృతి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిదిలోని కూచిపూడి అగ్రహారం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం సలహా మండలి కమిటీ చైర్మన్, క్రమశిక్షణా మండలిసభ్యులు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు హనుమంత రావు(64) శనివారం వేకువఝామున హైదరాబాదులోని ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతిచెందారన్న సమాచారం తో బంధువర్గం, సన్నిహితులు తీవ్ర దిగ్భ్రాంతిలోనైనారు. కూచిపూడిఅగ్రహారానికి చెందిన ఆయన ఉద్యోగరీత్యా విజయవాడలో స్థిరపడ్డారు. 2022 వ సంవత్సరం జూన్ 27వతారీఖున దేవాదాయ ధర్మాదాయశాఖ నియమించిన కమిటీ ద్వారా ఆయన దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణమండపం భవన నిర్మాణానికి కృషి చేశారు. వై హెచ్ ఆర్ గా విజయవాడలో సుపరిచితులైనఆయన కెమిస్ట్రీ అధ్యాపకులుగా విద్యారంగంలో ఎనలేని కృషి సలిపి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. ఆదివారం విజయవాడలోజరిగే అంత్యక్రియలకు కూచిపూడి గ్రామం నుంచి సన్నిహితులు బంధువులు తరలి వెళ్ళనున్నారు. కాగా ఆయన మృతికి రామలింగేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి కమిటీ నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర్ల సీతారామరాజు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిరిజన వీరుల ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ న్యాయానికి, స్వేచ్ఛకు పరిరక్షణగా నిలిచిన బిర్సా ముండా సేవలను స్మరించుకోవడం అందరి బాధ్యతగా సీతారామరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, కార్యాలయం అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గోలి రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో తావీర్యా, ఏపీవో లక్ష్మారెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్లకు వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేర్వేరు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. కపిలేశ్వరపురం గ్రామంలో నల్లూరి రాముడు కు 20,524 రూపాయలు, అలాగే గురజాడ గ్రామంలో రాజులపాటి నాగ కన్యక కు 20 వేల రూపాయలు, పమిడిముక్కల గ్రామానికి చెందిన చోడవరపు రజనికి 44,180 రూపాయల వంతున మంజూరైన చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు కుమార్ రాజా అందించారు ఈ సందర్భంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన శనివారం పమిడిముక్కల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారి - 2 శ్రీనివాస్ ఈ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి ఏసోబు, అబ్దుల్ అలీం, ప్రదీప్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుస్వామి దేవులబాబు జన్మదిన వేడుకలు

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:**:క్రమశిక్షణతో కూడిన కఠిననియమాలతో సాత్వికగుణాన్ని ప్రేరేపించే మోక్ష ప్రదాయని అయ్యప్పదీక్షని గురుస్వామి అడపా దేవులబాబు తెలిపారు.బాపులపాడు మండలం ఎస్.ఎన్.పాలెం గ్రామంలో అడపా బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షాదారులకు బిక్ష కార్యక్రమం మండల కాలం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజ నిర్వహించారు.టీడీపీ నాయకుడు యార్లగడ్డ సతీష్, సర్పంచ్ అంజిబాబు తదితరులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. 11సంవత్సరాలుగా వేలాదిమంది దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న గురుస్వామి అడపా దేవులబాబు జన్మదినోత్సవ సందర్భంగా దీక్షాదారులు, ప్రముఖులు ఘనంగా నిర్వహించారు.దీక్షాదారులు ఏర్పాటు చేసిన 2భారీ కేకులను గురుస్వామి అడపా దేవులబాబు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్నేహితులు, అభిమానులు, బందువులు,కుటుంబ సభ్యులు గురుస్వామి అడపా దేవులబాబు దంపతులను శాలువాలతో సన్మానించి బోకేలు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మెడివ్యాలీ ఎండీ పంచకర్ల రమేష్చక్రవర్తి, కంపసాటి కొం డలరావు, సతీష్,మండల వ్యాప్తంగా గల అయ్యప్ప దీక్షాదారులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే యార్లగడ్డ సహాయం



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామానికి చెందిన చిన్నారికి వెన్న పూస శస్త్రచికిత్స జరగడంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. తిప్పనగుంట గ్రామానికి చెందిన 17నెలల చిన్నారి కొడాలి రుద్రానుకు పుట్టుకతోనే వెన్నుపూసపై చిన్నగడ్డ ఉండి వయస్సుతో పాటుపెరుతోంది. ఇది గమనించిన తల్లిదండ్రులు స్థానిక డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ ద్వారా ఎమ్మెల్యే యార్లగడ్డను వైద్య సహాయం కోరారు.తక్షణం స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3లక్షల నిధులు మంజూరు చేయించడంతో ఇటీవలే చిన్నారికి అను హాస్పిటల్లో వైద్యులు శస్త్రచికిత్స చేశారు. శనివారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసుపత్రికి వెళ్లి చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులతో మాట్లాడి చిన్నారికి అవసరమైన వైద్య సహాయం అందేలా చూస్తానని భరోసా కల్పించారు. చిన్నారికి శస్త్రచికిత్స చేయించడంతో పాటు ఆపదలో అండగా నిలచిన ఎమ్మెల్యే యార్లగడ్డకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకొండలమ్మకు వెండి నాగహారతి



**గుడ్లవల్లేరు, మేజర్ న్యూస్:** మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఈరోజు శనివారం గూడూరు వాస్తవ్యులు పోతన వెంకట సునీల శ్రీ కొండలమ్మ అమ్మవారికి వెండి నాగ హారతి కానుకగా ఇచ్చియున్నారు. సుమారు తూకము 200 గ్రాములు సుమారు విలువ రూ. 33,200/–లు దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్కి అందజేసియున్నారు. అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపినారు.

## పుస్తక ప్రదర్శన



**మొవ్వ మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మొవ్వ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం పుస్తక ప్రదర్శనను ఎస్ఎంకె జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఉమాశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. ఐదు ఆరు ఏడు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం తో కలిగే ఉపయోగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి టి కృష్ణకుమారి పలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు.

# శ్రీ పైడమ్మ తల్లి జాతర మహోత్సవలకు అన్ని సౌకర్యాలు కలిపించాలి



**పెడన,మేజర్ న్యూస్:** డిసెంబర్ 4వ తారీఖు నుండి జరగబోయే గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు విచ్చేయువిచ్చేయు లక్షలాది భక్తులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఈ మేరకు వారు ఆలయం వద్ద పాత్రికేయుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి సంబంధించిన స్టాళ్లకు ఉయ్యాలకు ఆలయ ప్రసాదాలకు సంబంధించిన వేలం పాటలలో ఇతర మతాలకు సంబంధించిన వారు పాల్గొనకుండా చూడాలని హిందువులకు మాత్రమే ఆలయంలో పాటలో పాల్గొనే లా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అంతేగాక మంచినీరు ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఉండాలి,దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు (తాత్కాలిక మరుగుదొడ్లు) ఏర్పాటు చేయాలని,మెడికల్ స్టాల్ ఒక అంబులెన్సు ఒక ఫైర్ వాన్ ఉండాలి అని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కుర్చీలు సుమారుగా 200 ఏర్పాటు చెయ్యాలి క్యూ లెన్లో భక్తులకు ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు చెయ్యాలి దేవాదాయ శాఖ వారు నిర్ణయించిన రేట్లు వివరాలు భక్తులకు స్పష్టముగా తెలిసే లాగా పెద్ద ఫ్లెక్సీ లు ఎక్కువ చోట్ల పెట్టాలి మైక్ అన్సోన్స్ లో ఇప్పటికప్పుడు ఈ విషయాలు భక్తులకు తెలియజేయాలి అని చెబుతూ ముఖ్యముగా హిందూ దేవాలయం లో షాపులు హిందువులు మాత్రమే పెట్టుకునే లా చూడాలని హిందూ చైతన్య వేదిక సభ్యులు దేవ ఆదాయధర్మ ఆదాయశాఖ ను కోరడమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కృష్ణజిల్లా ఉపాధ్యక్షులు లింగం నరసింహ స్వామి, జిల్లా ఆర్థిక ప్రముఖ్ తోట హరిబాబు, జిల్లా మహిళా ప్రముఖ్ చంటి వరలక్ష్మి, పెడన నియోజకవర్గ సంయోజక్ బండారు రంగబాబు,తోట లక్ష్మి నారాయణ హిందూ బంధువులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి సందర్భంగా కలెక్టర్ నివాళులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించు కొని శనివారం ఉదయం కలెక్టరేట్లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిర్సా ముండా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు నడిపాడని, జల్, జంగిల్, జమీన్' నీరు, అడవి, భూమి నినాదంతో ఆదివాసీలను ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాడాడని, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, సాంఘిక గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు, షేక్ షాహిద్ బాబు,ఫణి ధూర్జటి, జీ రమేష్, విద్య, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పివిజే రామారావు, జె జ్యోతి, ఎన్ పద్మావతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** పుస్తకాలు సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు విమర్శానాత్మక ఆలోచనా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని డాక్టర్ వాహిని సూచించారు. బాపులపాడు మండలం కానుమోలులో నిర్వహించిన 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి రహీం ఆధ్వర్యంలో శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం పద్మజ, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ధనలక్ష్మి, సాంబశివరాయల్, తదితరులు పాల్గొన్నారు. వీరవల్లి గ్రామంలోని గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనను అధికారి స్వర్ణలతాదేవితో కలిసి పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయుడు గోవర్ధన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హేమవర్ధిని, ఉదయశ్రీ తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు వ్యక్తిత్వం సంస్కారం ముఖ్యం




**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిత్వం, సంస్కారం ముఖ్యమని అందులో ముఖ్యంగా కుటుంబ పెద్దలైన తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యతను తెలియజేసేలా పాదపూజ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బ్యాంక్ అఫ్ ఇండియా మేనేజర్ డోలా సుధాకర్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఫిరోజ్ ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో కూడిన సాంప్రదాయక విలువలు పెంపొందించేందుకు కాళ్లు కడిగి వారి ఆశీర్వాదములు పొందేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఫిరోజ్ వివరించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యుడు ప్రణయసాగర్, ఫాస్టర్ ప్రసన్నకుమార్, బాలాజీ, తదితరులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయంలో కార్తీక మాసం వన సమారాధన



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా వనసమారాధన నిర్వహించడం జరుగుతున్నదని కోశాధికారి పరుచూరి సుకన్య తెలిపారు. బాపులపాడు మండలం రంగయ్యప్పారావుపేట గ్రామంలోని శ్రీకోదండరామస్వా మి దేవాలయంలో శనివారం వైభవంగా వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్న 350మందికి పైగా భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. హనుమాన్ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి సీతారాం ప్రసాద్, మారుతీ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి వెంకటేశ్వరరావు,రాము ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులు లింగం పిచ్చేశ్వరరావు, పరుచూరి రామకృష్ణ, దొడ్డపనేని సుశీల,కొల్లిపర రత్నమాణిక్యం, పొట్లూరి నాగమల్లేశ్వరి, భవాని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# స్వర్ణ ఆంధ్రా.స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రూరల్ మండలం పెదకానూరు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ అంగన్వాడి స్కూల్లో స్వర్ణ ఆంధ్రా.స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం చేపట్టిన కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారంస్వర్ణ ఆంధ్రా.స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం చేపట్టాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.స్వర్ణ ఆంధ్రా.స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అయన తెలిపారు.ప్లాస్టిక్ నివారణ చర్యలు భాగంగా ప్రతి పంచాయతీలోని ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. తడి పొడి చెత్తంతా కలిపి ఒకే దాంట్లో వేస్తే వాటిని విడదీయడానికి చాలా ఇబ్బంది అవుతుందని, ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలవడానికి సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయని, తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు.ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరుగుతాయని, దోమల వల్ల మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్,కలరా వంటి రోగాలు ప్రబలుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి, వి ఆర్ ఓ సుబ్బయ్య దాసు,పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని, వీర చిన్న,కొక్కిలి గడ్డ ప్రభుదాస్, బొమ్మిడి చిన్న ఏడుకొండలు,తిరుమల శెట్టి పిచ్చయ్య,సేరు నరసింహారావు, గోకపై విజయ్ కుమార్, బోట్ల రాజేష్, సచివాల సిబ్బంది, డ్వాక్రా బుక్ కీపర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం...

**వత్సవాయి, నవంబర్ 15, మేజర్ న్యూస్:** కార్తీక మాస పర్వదినం సందర్భంగా మండలంలో లింగాల గ్రామం మునేటి నదీ తీరాన విరాజిల్లుతున్న చిన్న శ్రీశైల క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం శనివారం భక్తి తరంగాలతో కళకళలాడింది. కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సామూహిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతంలో 161 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించడం జరిగింది. వేద పండితుల ఆశీర్వచనాలతో వ్రతం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి పోలిటి బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ వ్రతంలో పాల్గొన్న దంపతులకు దేవస్థానం తరపున నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం 800 మంది పైగా పాల్గొన్న వారికి మహా అన్నప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పవిత్ర లింగాల గ్రామంలోని దేవస్థానం కార్తీక మాస పర్వదినం సందర్భంగా భక్తజన సందోహంతో సందడి చేసింది. శనివారం ఏకాదశి పవిత్ర మైన రోజుగా అందరూ కార్తీక మాసంలో విశేషంగా పరమ శివుని ఆరాధించుచ లింగాల గ్రామంలో శ్రీ



గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర దేవాలయం సన్నిధిలో స్వామి వారి వ్రతం అంగరంగ వైభవంగా వేద పండితుల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# స్పందన కేంద్రంలో కిరణ్ కుమార్ వల్లంకొండ జన్మదిన వేడుకలు

**గన్నవరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో శనివారం కిరణ్ కుమార్ వల్లంకొండ జన్మదినోత్సవ వేడుకలను మానసిక దివ్యాంగుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ, దివ్యాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. ఆధునిక సమాజంలో మానవతా భావంతో దివ్యాంగులకు చేయూత అందించాల్సిన అవసరం మరింత పెరిగిందని తెలిపారు. స్పందన కేంద్రంలో దివ్యాంగ బాలలకు ఉచిత విద్య, వైద్యం, రవాణా, భోజన సౌకర్యాలు అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో సేవలను మరింత విస్తరించేందుకు దాతలు సహకరించాలని రజిత వెంకట్ విజ్ఞప్తి చేశారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కిరణ్ కుమార్ వల్లంకొండ అందించిన నిత్యావసర వస్తువులు కేంద్రానికి అందజేయడంపై హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ధన్యవాదాలు తెలిపింది. అనంతరం ఆయన పుట్టినరోజుతో పాటు చిల్డ్రన్స్




డే సందర్భంలో దివ్యాంగ బాలలకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పందన కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## 48వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంధాలయం నందు 48వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ చలపాటి రాణి శుక్రవారం ప్రారంభించి జాతీయ జెండాను ఎగురవేసారు. బాలల దినోత్సవంలో భాగంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటంకు పూల దండవేసీ నివాళులు అర్పించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే గ్రంథాలయంలో ఉన్న కంప్యూటర్లను విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకుని తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు . శ్రీ శ్రీనివాస బాలవిద్యాలయం స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, బీడీసీ గ్రంధాలయ నిర్వాహకుడు పి. శేషగిరిరావు పి ఈ టి, గ్రామస్తులు పాల్గొనగా, ఈ కార్యక్రమాలను గ్రంథాలయాధికారి. యం సుబ్బారావు పర్యవేక్షణలో నిర్వహించారు.

# గన్నవరం విమానాశ్రయానికి పునర్వైభవం

**గన్నవరం, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** తమ కూటమి ప్రభుత్వ చొరవతో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి పునర్వైభవం వచ్చిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం సింగపూర్ విమాన సర్వీసును శనివారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ జండా ఊపి ప్రారంభించారు. సింగపూర్ విమాన సర్వీసు ప్రారంభోత్సవ సందర్భంగా కేకు కోసి, మొదటి ప్రయాణికునికి బోర్డింగ్ పాసును అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ 2014-19 మధ్యకాలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు ప్రభుత్వం శ్రద్ధ చూపటంతో ఇక్కడి నుంచి ప్రతిరోజు 30 విమాన సర్వీసులు నడిచేవని అత్యధిక ప్రయాణికుల సగటుతో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అశ్రద్ధ చేయటంతో విమాన సర్వీసులు తగ్గిపోయి ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గింది అన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో ఆరేళ్లుగా ఆగిపోయిన సింగపూర్ విమాన సర్వీసు తిరిగి ప్రారంభమైందని యార్లగడ్డ చెప్పారు. ప్రస్తుతం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రతిరోజు 45 విమాన సర్వీసులు




నడుస్తుండగా 4వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి ఎక్కువమంది విదేశాలకు రాకపోకలు సాగిస్తున్నందున వీరికి గన్నవరం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని ఇక్కడి నుంచి విదేశీ విమానాలకు కనెక్టివిటీని పెంచగలిగితే ఈ ఐదు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాబోయే ఏడు నెలల కాలంలో అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందని యార్లగడ్డ పేర్కొన్నారు. కతార్, అరబ్ ఎమిరేట్స్ కు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. విమానాశ్రయానికి



భూములు ఇచ్చిన రైతులకు అమరావతిలో భూములు కేటాయింపు, పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా యార్లగడ్డ హామీ ఇచ్చారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీలో సాంకేతిక పరిజ్ఞానం అవసరం



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్లు అనేక మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హనుమాన్ జంక్షన్ ఫోటోగ్రాఫర్స్ & వీడియోగ్రాపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని మనోహర్ కాంప్లెక్స్ లో చాపల మురళి ఏర్పాటు చేసిన సురేఖ ఫోటో స్టూడియో ను విజయ్ కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగం నేడు కొత్త వరవడిలో నూతన టెక్నాలజీ తో చెప్పలేని మార్పు వచ్చిందన్నారు. మనం కూడా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి అన్నారు. ముందుగా హనుమాన్ జంక్షన్ తదితర గ్రామాలనుండి వచ్చిన పాస్టర్స్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, సీనియర్ ఫోటో గ్రాపర్స్ ఘంటా శ్రీనివాస్,అంబళ్ళ వెంకట రంగారావు,వేల్పూరి రంగబాబు, పాస్టర్లు తొంబంద్రు పేతురు, జూట్రు అబ్రహం, కే. శుభాకర్, బి.డేవిడ్ రాజు, మావులూరి ఇమ్మానియెల్,విజయ్ బాబు, చౌటపల్లి పేతురు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పరిసరాల పరిశుభ్రత



**నాగాయలంక నవంబర్ 15 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతినెల మూడవ శనివారం జరుగు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో రాష్ట్రమంతట అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని విభాగాల కార్యాలయంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశానుసారం, పరిసరాల పరిశుభ్రతలో భాగముగా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని నాగాలంక మండల తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపినారు. మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలోని కొంత కొన్ని ఏండ్లుగా పెరిగిపోయిన పాటుపడిపోయిన పాత భవనం వద్దనుండా చెత్తను కార్యాలయం సిబ్బందితో కలిసి మండల తాసిల్దార్ తొలగించి పరిసరాలు పరిశుభ్రత లో భాగముగా దోమలు కుట్టుట వలన వచ్చు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మార్గదర్శకాలకు అనుకూలముగా ప్రజలందరూ వారి వారి పరిసరాలలో పరిశుభ్రత పాటించి దోమ కాట్లు చెడు వాసన లేకుండ చూడవలెనని తెలియజేసినారు. పరిసరాలు పరిశుభ్రత గా పిల్లలకు సంక్రమించు వ్యాధులు మలేరియా టైఫాయిడ్ జ్వరాలు విష దోమల వల్ల సంక్రమించు బోదకాలు వంటి వ్యాధులు రాకుండా ఉండునని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ ఆఫీస్ సూపరిండెంట్ వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వేయర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొని శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రపరిచి చెత్తను తొలగించినారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం



**గన్నవరం, నవంబరు 15, మేజర్ న్యూస్ :** మంగళగిరిలో పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి కు ఘన స్వాగతం లభించింది. విమానాశ్రయ ప్రాంగణంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ రమేష్, ఏపీ అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్, కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడు స్వాగతం పలికారు. అదే విధంగా ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే. చిదంబరం, వైస్ ప్రెసిడెంట్ రఘువీర్, జనరల్ సెక్రెటరీ సుభోద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కే. సత్యానందం రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు సహా పలువురు న్యాయవాదులు, అధికారులు కూడా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# ఉన్నతమైన సంస్కారం... విజయపథానికి సోపానం...





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** చిన్నతనం నుంచి బాల బాలికలు ఉన్నతమైన సంస్కారంతో నైతిక విలువలు, మానవత్వంతో కూడిన స్పందన ద్వారా బాల బాలికలు భవిష్యత్తులో విజయపథంలో పయనిస్తారని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల కమిటీ సభ్యులు డి. సీతారామాంజనేయ చౌదరి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడాంశాలు, విజ్ఞాన దాయక అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం ఎనికేపాడు లోని విజ్ఞాన విహార పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుజువర్తన కలిగిన సమాజ నిర్మాణంలో నేటి బాల, బాలికలే కీలకపాత్ర పోషిస్తారన్నారు. విద్యతోపాటు ఇతర ఆసక్తికర అంశాలలో కూడా బాల బాలికలు ప్రావీణ్యత సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశం గర్వపడే స్థాయిలో తమ తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ విద్యాభ్యాసంపై ప్రత్యేకమైన ఆసక్తి చూపిస్తే ఉన్నత స్థాయి జీవితం పొందడం అసాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ డి. నవీన్, పి. సూర్యనారాయణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ, జి. రామాంజనేయులు తదితరులతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ అంశాలలో ప్రావీణ్యత సాధించిన విద్యార్థులకు అతిథులు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు.

# కొమ్మారెడ్డిలో ఘనంగా అవార్డ్స్ డే బాలోత్సవం



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** కొమ్మారెడ్డి పాఠశాలలో శనివారం అవార్డ్స్ డే, బాలోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కొమ్మారెడ్డి విద్యాసంస్థ గత కొన్ని దశాబ్దాలుగా మారుమూల గ్రామీణ ప్రాంతంలో నగరాలలోని విద్యాసంస్థలకు ఏ మాత్రం తగ్గకుండా అత్యాధునిక సదుపాయాలతో, అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో విద్యనందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నదని కొనియాడారు. కొమ్మారెడ్డి విద్యాసంస్థను ఆయన ఇంతముందు సందర్శించినప్పటి స్మృతులను గుర్తుతెచ్చుకున్నారు.

మచిలీపట్నం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి బివిస్సి శేఖర్ బంటుమిల్లి విద్యాశాఖ అధికారి-1 ముబీనా భాను 2 ఏ. వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అలాగే ఎస్ ఎస్ సి- 2025 లో 500 మార్కుల పైగా సాధించిన 98 మంది విద్యార్థులకు, బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన సుమారు 160 మంది పైగా బాలబాలికలకు మెమెంటోలను అతిథులు ప్రదానం చేశారు. ఎస్ఎస్సి - 2025 లో వారి వారి సబ్జెక్టులలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సన్మానించారు కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరిణి, స్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొండపల్లి బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శనివారం కొండపల్లిలో బాలికల హైస్కూలును ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాలికల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం హైస్కూలులో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటిద్దాం- అంటువ్యాధులను దూరం చేద్దాం



**రెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం జరుపు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం రాష్ట్ర మంతటా అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని శాఖల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రమణ అన్నారు. ఈ నవంబరు నెల థీమ్ అయిన వ్యక్తిగత పరిశుభ్రత-సమాజ పరిశుభ్రత పై మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత అనగా ప్రతిరోజు స్నానం చేయడం ఉతికిన బట్టలు వేసుకోవటం, భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవడం అని, అదేవిధంగా సమాజ పరిశుభ్రత అనగా ఇంటి పరిసరాలను, వీధులలో చెత్త వేయకుండా ఉండటం సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని, రోడ్ల పైన, డ్రైయిన్లలో ప్లాస్టిక్ కవర్లు వేయ్య కుండా ఉంటేనే అంటు వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటామని, ప్రతి శుక్రవారం ఫ్రైడే-ఫ్రైడే పాటించాలని, అదేవిధంగా ప్రతిరోజు గ్రామ పంచాయతీలో పనిచేసే క్లాప్ మిత్రాలకు మన ఇంట్లో ఉన్న తడి చెత్త పొడి చెత్త వేరు చేసే ఇవ్వాలని తిరువూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి ఏ.వెంకటరమణ విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. అందరితో ప్రతిజ్ఞ చేయించడమైనది. అనంతరం పిల్లలకు హ్యాండ్ వాషింగ్ పై వెల్ నెస్ సెంటర్ సిహెచ్ఓ రమణ డెమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, డిప్యూటీ ఎంపీడీవో పి.ప్రభాకర్, జడ్పీహెచ్ హై స్కూల్ హెచ్ఎం ధర్మశిల, పంచాయతీ కార్యదర్శి ఎస్ రామారావు, హెచ్ ఎస్ రామ్ కుమార్, సచివాలయ సిబ్బంది సుభాకర్, సౌజన్య, రంగా కుమారి, లక్ష్మీ నాంచారమ్మ, రవితేజ, భూపతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొనడమైనది.



## అనుమతి లేనిదే భవనం నిర్మించరాదు

### చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అనుమతి లేనిదే భవనం నిర్మించరాదని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ఈ ప్రక్రియలో గవర్నర్పేట లో ఉన్న అనధికార కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, వీఎంసీ టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తోందిని, కావున నగర ప్రజలు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టవలెనని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర. స్వచ్ఛ ఆంధ్రలో కృష్ణాజిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా డి యం హెచ్ ఓ డా. యుగంధర్ వ్యక్తిగత, సామూహిక శుభ్రత అనే థీమ్‌కు అనుగుణంగా డి యం హెచ్ ఓ, కార్యాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యాలయ సిబ్బందిలో శుభ్రతపట్ల నిబద్ధతను మరింత బలపడేలా, అందరికీ శుభ్రత ప్రమాణం చేయించారు. అనంతరం మొత్తం కార్యాలయ సిబ్బంది పాల్గొనడంతో విస్తృత స్థాయి శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం కార్యాలయంలోని అన్ని మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి,అవి సక్రమంగా పనిచేస్తున్నాయా, శుభ్రత పరిస్థితి ఎలా ఉంది అన్న విషయాలను స్వయంగా పరిశీలించారు. పరిశీలనలో గుర్తించిన మరమ్మతులు లేదా నిర్వహణకు సంబంధించిన అవసరాలు నమోదు చేయబడగా, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకొని సదుపాయాలను కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారా విత్తనాలు అందించాలి



**మొవ్వ మేజర్ న్యూస్ :** రైతు సేవ కేంద్రాల ద్వారా మండలంలోని రైతులకు మినుములు, పెసలు, ఇతర రబీ పంటకు సాగుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీ ధరలపై రైతులకు అందుబాటులో ఉంచి అన్ని గ్రామాల్లో అందించాలని ఎ పి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా అన్ని గ్రామాలలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులకు,రైతు సేవ కేంద్రాల ద్వారా సబ్సిడీ ధరలపై విత్తనాలను సప్లై చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసినారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999